RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 252 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 7-4-2026 | Pages: 8 | Rs: 2/-



## మోదీ, అశ్విని వైష్ణవ్, చంద్రబాబులకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్



**పిఠాపురం, సిటిజన్ టైమ్స్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ చేసిన కృషి ఫలించింది. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' పరిధిలోకి పిఠాపురం స్టేషన్‌ను చేర్చుతూ రైల్వే మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్ అభివృద్ధి, ఆధునికీకరణ పనుల కోసం రూ. 37.25 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిధులతో పిఠాపురం స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. కొద్ది నెలల క్రితం తన ఢిల్లీ పర్యటనలో

తరువాయి 2లో..

## 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనం

### యాడికి సభలో సీఎం చంద్రబాబు

ఒకే రాజధాని అమరావతి..

మూడు ముక్కలాట వద్దు

అధికారుల పనితీరుపై సీఎం సమీక్ష..

అక్కడికక్కడే క్లాస్

జల భద్రతే లక్ష్యం..

భూగర్భ జలాలే సంపద

రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్ చేస్తాం

అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం



**అనంతపురం, సిటిజన్ టైమ్స్**

దశాబ్దాలుగా కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నీటి భద్రత కల్పించడం ద్వారా రాయలసీమ రూపురేఖలు మార్చడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన ప్రకటించారు. సోమవారం అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన 'నీటి భద్రత-రైతు

తరువాయి 2లో..

## త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

### రేవంత్ రెడ్డి



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఎన్నికలకు ముందు పీపుల్స్ మార్చ్ పేరుతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర పిప్రి నుంచే

తరువాయి 2లో..


## ఇది భారతదేశం గర్వించదగిన రోజు: ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

భారత అణుశక్తి కార్యక్రమంలో మరో చారిత్రక అధ్యాయం లిఖితమైంది. తమిళనాడులోని కల్పాక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (గ్ఖీదీ=) సోమవారం క్రిటికాలిటీని సాధించింది. దేశీయ అణు కార్యక్రమం రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగు. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గర్వకారణమని, మన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు అభినందనలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ, "భారత పౌర అణు ప్రస్థానంలో ఇదొక చారిత్రక ఘట్టం. పూర్తిగా దేశీయంగా రూపొందించి, నిర్మించిన ఈ అడ్వాన్స్‌డ్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం మన శాస్త్రీయ సామర్థ్యానికి, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం" అని ప్రశంసించారు. ఈ రియాక్టర్ వినియోగించుకున్న ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేయగలదని, ఇదే దీని ప్రత్యేకత అని ఆయన వివరించారు. ఈ విజయంతో

తరువాయి 2లో..




**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అంతరిక్ష ప్రయాణ చరిత్రలో మానవులు మరో అద్భుతమైన మైలురాయిని అందుకోబోతున్నారు. నాసా ఆర్టెమిస్-2 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన బృందం, ఇప్పటివరకు మనుషులు ప్రయాణించిన దూరాన్ని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఫ్లోరిడా నుంచి గత వారం ఆరియన్ క్యాప్సూల్‌లో బయల్దేరిన ఈ బృందం సోమవారం చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి విజయవంతంగా ప్రవేశించింది. ఈ రోజు సాయంత్రం (ఈస్టర్న్ టైమ్ ప్రకారం) భూమి నుంచి సుమారు 2,52,757 మైళ్ల దూరానికి ఈ బృందం చేరుకోనుంది. 1970లో అపోలో-13 మిషన్ నెలకొల్పిన

తరువాయి 2లో..




అమ్మ జోలపాట విని నిద్రలోకి జారుకొనే పసి హృదయాలు..

క్షిపణుల గర్జనలకు బెదిరిపోతున్నాయి!!

పలక, పుస్తకాలు పట్టుకొని..-పాఠశాలకు వెళ్లే లేత మొగ్గలు..

తుపాకులు, బాంబుల పేలుళ్లతో బెంబేలెత్తుతున్నాయి!!

యుద్ధాలు..బాల్యాన్ని చీకటిమయంగా మార్చుతున్నాయి.

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధం లక్షలాది మంది పిల్లల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. మరణాలు, వలసలు, బలవంతపు సైనిక విధులు వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి వందలమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేసిన ఘటనల్లో ఇప్పటివరకు 340 మంది పిల్లలు చనిపోయారని, వేల మంది గాయపడ్డారని యునిసెఫ్ వెల్లడించింది. యుద్ధం ప్రారంభమైన మొదటిరోజే.. ఇరాన్‌లోని ఓ పాఠశాలపై అమెరికా జరిపిన క్షిపణి దాడిలో 160 మంది పిల్లలు, ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కాథరిన్ రసెల్ మాట్లాడుతూ.. "యుద్ధ ప్రాంతంలోని పిల్లలు భయంకరమైన హింసను చూస్తున్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, సేవలు వారిని దాడుల నుంచి రక్షించేందుకే ఉన్నాయి" అని

తరువాయి 2లో..



**ఎడిటోరియల్**

# ఏపీకి కేంద్రం బంపర్ ఆఫర్..

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలోని కూటమి సర్కారుకు వరుస ఆఫర్లు ఇస్తోంది. కూటమి ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అవసరమైన అన్ని ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. తాజాగా దక్షిణాది రాష్ట్రాల్లో నిర్మించనున్న రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు ఏపీ రాజధాని అమరావతితో లింకు కలుపుతూ కొత్తగా ప్రతిపాదిస్తోంది. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రధాన నగరాలతో రాజధాని అమరావతికి రోడ్డు, రైలు కనెక్టివిటీ ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. ఈ ప్రణాళికల్లో భాగంగా ముందుగా ఏపీ కేపిటల్ అమరావతిలో భారీ రైల్వేస్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. మరోవైపు దక్షిణాదిలో నిర్మిస్తున్న రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీ రాజధాని నగరంతో అనుసంధానం చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి మేరకు మైసూర్–చెన్నై కారిడార్ లో చిత్తూరు నుంచి తిరుపతి మీదుగా నాయుడుపేటకు లింకు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించగా, దానిని కూడా తాజాగా ఆమోదించి మ్యాప్ లో చేర్చింది. దీనివల్ల అమరావతి నుంచి గుంటూరు, చీరాల, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, శ్రీసిటీ మీదుగా చెన్నైకి కారిడార్ ఏర్పాటు అవుతోందని అంటున్నారు. నాయుడుపేట, తిరుపతి, చిత్తూరు, బంగారపేట, బెంగళూరు మాండ్య మీదుగా మైసూరుకు మరోకటి వస్తుంది. దేశంలో ప్రస్తుతం అహ్మదాబాద్–ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇందుకోసం నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్ ను కేంద్రం కొత్తగా మరికొన్ని హైస్పీడ్ రైల్ కారిడార్లను చేర్చింది. తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉపయోగించేలా 2 కారిడార్లను మంజూరు చేసింది. ఇందులో ఒకటి హైదరాబాద్–శంషాబాద్–నల్గొండ–సూర్యాపేట–నందిగామ–అమరావతి/విజయవాడ, గుంటూరు, చీరాల, నాయుడుపేట మీదుగా చెన్నై వెళుతుంది. మరొకటి మైసూర్, మాండ్య, బెంగళూరు, బంగారుపేట, చిత్తూరు, అరక్కోణం–పూనమల్లె–చెన్నై. అయితే ఈ రెండు కారిడార్లలోనూ ఆధ్యాత్మిక నగరం తిరుపతి లేదు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించుకుని మైసూర్–చెన్నై రైలును చిత్తూరు మీదుగా తిరుపతి, నాయుడుపేట లింకు ప్రతిపాదించారు. నాయుడుపేట నుంచి అమరావతి మీదుగా హైదరాబాద్–చెన్నై కారిడార్ ఎలైన్మెంట్ ఉన్న నేపథ్యంలో అమరావతికి ఇటు చెన్నై, అటు బెంగళూరు, మైసూరుతో కూడా కనెక్టివిటీ ఏర్పడుతుంది. సీఎం ప్రతిపాదన ఆమోదయోగ్యంగా ఉండటంతో కేంద్రం నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ చిత్రపటంలో చిత్తూరు–తిరుపతి–నాయుడుపేట లింకు చేర్చింది. వచ్చేఏడాది నాటికి వీటి డీపీఆర్ సిద్ధం చేసి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని కేంద్రం భావిస్తున్నట్లు చెబుతున్నారు. 2029కి ముందే శంకుస్థాపనలు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెబుతున్నారు.

# ప్రతీ యుద్ధం.. పిల్లలపై దాడే

పేర్కొన్నారు.

లెబనాన్‌లో..దయనీయం

యునిసెఫ్ అంచనా ప్రకారం.. ఇజ్రాయెల్ దాడులు, బలవంతపు తరలింపుల కారణంగా లెబనాన్‌లో 11 లక్షల మంది ఇళ్లను ఖాళీ చేశారు. వారిలో దాదాపు 4 లక్షల మంది పిల్లలున్నారు. ఈ జనాభాలో 90శాతం మంది రోడ్లపైన, టెంట్లలో నివసిస్తున్నారు. 'మా పిల్లలకు టీ, బ్రెడ్ మాత్రమే ఇవ్వగలుగుతున్నాం. ఇంతకన్నా మేము చేసేది ఏముంది?'అంటూ శిబిరాల్లో నివసిస్తోన్న తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన ఆహారం, తాగడానికి నీరు, స్నానానికి వసతులు లేక నరకయాతన అనుభవిస్తున్నామని విచారం వ్యక్తంచేస్తున్నారు. బాంబుల శబ్దాలకు పిల్లలు భయంతో వణికిపోతున్నారని, దాడుల చప్పుడులను విన్న వెంటనే పిల్లలు అక్కడి నుంచి పారిపోయి, వేరే చోట దాక్కొనేందుకు ప్రయత్నిస్తున్నారని తమ నిస్సహాయతను చెప్పుకొచ్చారు. యుద్ధాల వల్ల ఏర్పడిన ఈ పరిస్థితి పిల్లల మెదడు ఎదుగుదలపై, మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపుతుందని లెబనాన్‌కు యునిసెఫ్ ప్రతినిధి మార్కొలుగి కోర్సీ గతనెలలో హెచ్చరించారు.

గాజాలో.. మరణ మృదంగం

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నప్పటికీ.. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి 50 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. అయితే వీరిలో చిన్నారులు ఎంత మంది అన్నది స్పష్టంగా లేదు. అయితే..గతేడాది అక్టోబరు వరకు ప్రతీ గంటకు సగటున ఓ పాలస్తీనా చిన్నారి మరణించినట్లు ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. 'సేవ్ ది చిల్డ్రన్' నివేదిక ప్రకారం.. గతేడాది గాజాలో 20,000మంది చిన్నారులు ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో మృతిచెందారు.

విద్యాసంస్థలపై దాడులు..

ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 316 వైద్య కేంద్రాలు, 763 పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు 'ది ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సోసైటీ' వెల్లడించింది. ప్రాంతమంతా యుద్ధం ముసురుకోవడంతో విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. దాదాపు 5.2కోట్ల మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేక పోతున్నారు. ఇరాన్‌లో వందల సంఖ్యలో పాఠశాలలు ధ్వంసమయ్యాయి. లెబనాన్‌లో పాఠశాలలను శరణార్థుల శిబిరాలుగా వాడుతున్నారు. చదువు ఆగిపోవడం వల్ల ఈ తరం పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదముంది.

ఇరాన్‌లో 12 ఏళ్ల చిన్నారుల పహారా

ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) దేశ రక్షణ పేరుతో 12ఏళ్ల పిల్లలను కూడా సైన్యంలోకి చేర్చుకుంటోందని హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. చెక్ పోస్టుల వద్ద పహారా కాయడానికి చిన్న పిల్లలను ఉపయోగించడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం నేరమని, ఇది పిల్లల ప్రాణాలను పణంగా పెట్టడమేనని స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పుస్తకం పట్టుకోవాల్సిన చేతులతో తుపాకులు పట్టుకొని పహారా కాయడం ఆ చిన్నారుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది.

లేత మనసులపై మోయలేని భారం..: రక్తపాతం, హింసాత్మక ఘటనలు పిల్లల లేత మనసులపై ప్రతికూలమైన ప్రభావం చూపుతున్నాయి. మెదడు అభివృద్ధి, భావోద్వేగాల నియంత్రణ, మానసిక ఆరోగ్యం దెబ్బతింటున్నాయి. 'ప్రతీ యుద్ధం.. పిల్లలపై జరిగే యుద్ధమే' అని యునిసెఫ్, ఇతర స్వచ్ఛంద సంస్థలు.. ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

# 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనం

సంఘాల బాధ్యత' కార్యాచరణ ప్రారంభ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, దానిని సమష్టిగా సాధిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ఒకే రాజధాని అమరావతి.. మూడు ముక్కలాట వద్దు**

రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుందని, అదే అమరావతి అని చంద్రబాబు మరోసారి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ మూడు రాజధానుల విధానాన్ని 'మూడు ముక్కలాట'గా అభివర్ణించారు. "గతంలో మీ రాజధాని ఏదని బయట అడిగితే చెప్పలేక నామోషీ పడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు గర్వంగా నా రాజధాని అమరావతి అని చెప్పుకునే ధైర్యం వచ్చింది" అని అన్నారు. దేవతల రాజధాని అయిన అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టం లేని వాళ్లు రాష్ట్రాన్ని నాశనం చేశారని, ప్రత్యర్థి పార్టీ నేత అమరావతిని 'మావిగన్' అనడం ఆయన పిచ్చికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**అధికారుల పనితీరుపై సీఎం సమీక్ష.. అక్కడికక్కడే క్లాస్**

ఈ సభలో చంద్రబాబు తనదైన శైలిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయం ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. తాడిపత్రి నియోజకవర్గంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (76 శాతం), హౌసింగ్ (72 శాతం) వంటి శాఖలు ఉత్తమ పనితీరు కనబరచాయని అభినందించారు. అదే సమయంలో, జిల్లా స్థాయిలో పనితీరు బాగాలేని అధికారులను వేదికపైనే నిలదీశారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్, కాలేజీ ఎడ్యుకేషన్, రోడ్లు, విద్యుత్, వ్యవసాయం వంటి శాఖల్లో జిల్లా స్థాయి రేటింగ్స్ తక్కువగా ఉండటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డీపీఓ, ఆర్అండ్‌బీ, ఎలక్ట్రికల్ అధికారులను పిలిచి పనితీరు మెరుగుపరచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "నేను గౌరవంగా మాట్లాడుతున్నా, మరోసారి రివ్యూకి వచ్చినప్పుడు గట్టిగా మాట్లాడతా, పనితీరు మెరుగుపడాలి" అని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానంలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం ఊడుతుందని మైనింగ్ అధికారులను హెచ్చరించారు.

**జల భద్రతే లక్ష్యం.. భూగర్భ జలాలే సంపద**

నీటి విలువ తనకు పూర్తిగా తెలుసని, నీటి భద్రత కోసం మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నానని చంద్రబాబు గుర్తుచేశారు. "పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలబడిన నీటిని భూగర్భ జలాలుగా మార్చాలి, భూమిని ఒక జలాశయంగా చేసుకోవాలి" అనే తన నినాదాన్ని పునరుద్ఘాటించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం నీరు–చెట్టు, పంట కుంటలు, ఇంకుడు గుంతలు, సూక్ష్మ సేద్యం, రైన్ గన్లు వంటి అనేక కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాలను పెంచిందని వివరించారు. కేవలం గత 21 నెలల్లోనే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం 1.92 మీటర్లు పెరిగిందని, ఒక్క అనంతపురం జిల్లాలోనే 2.1 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని గణాంకాలతో సహా వివరించారు. అన్నమయ్య జిల్లాలో 'జలసిరి' కార్యక్రమం కింద ఒకే ఏడాదిలో 8 మీటర్ల భూగర్భ జలాలు పెంచిన విజయాన్ని ఉదాహరణగా చూపారు. వర్షాకాలం ముగిసేసరికి రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలమట్టాన్ని 3 మీటర్ల లోపునకు తీసుకురాగలిగితే, కరవు అనే మాటే ఉండదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్ చేస్తాం**

రాయలసీమను రత్నాల సీమగా మార్చడంలో భాగంగా ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే ఆరేడు సంవత్సరాల్లో రూ.30 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడి, రూ.70 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో మొత్తం లక్ష కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టును అమలు చేస్తామని ప్రకటించారు. దీని ద్వారా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచి, ఉత్పత్తిని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు. "దేశంలో పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంటే, దానికి చిరునామా రాయలసీమ" అని ఆయన గర్వంగా ప్రకటించారు. మైక్రో ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహించడం వల్లే ఇది సాధ్యమైందని గుర్తుచేశారు.

**నదుల అనుసంధానంతో కరవుకు చెక్**

రాష్ట్రంలోని నదుల అనుసంధానం తన జీవితాశయమని చంద్రబాబు పేర్కొన్నారు. "శ్రీకాకుళంలో కురిసిన వర్షపు నీరు అనంతపురానికి రావాలి" అనే తన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ఈ వేదికగా హామీ ఇచ్చారు.

పోలవరం పూర్తయితే గోదావరి నీళ్లు గ్రావిటీ ద్వారా కృష్ణా డెల్టాకు చేరతాయని, తద్వారా ఆదా అయిన శ్రీశైలం నీటిని పూర్తిగా రాయలసీమకు తరలించి ప్రతి ఎకరాకు సాగునీరు అందించవచ్చని వివరించారు. గోదావరి నుంచి నాగార్జున సాగర్, అక్కడి నుంచి నల్లమల సాగర్ ద్వారా శ్రీశైలానికి నీటిని తీసుకొచ్చి సీమ కరవును శాశ్వతంగా తీర్చే ప్రణాళికను వెల్లడించారు. వంశధార–నాగావళి, వెలిగొండ, చింతలపూడి వంటి పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సూపర్ సిక్స్ పథకాలను సమయానికి అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, మహిళల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా, తెలుగుజాతిని ప్రపంచంలో నంబర్ వన్‌గా నిలబెట్టడమే తన లక్ష్యమని ప్రకటించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా పనిచేసి సుపరిపాలన అందించి రాష్ట్ర భవిష్యత్తును బంగారుమయం చేద్దామని కోరారు.

# మోదీ, అశ్విని వైష్ణవ్, చంద్రబాబులకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కల్యాణ్

భాగంగా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి ఆవశ్యకతను ఆయనకు సమగ్రంగా వివరించారు. పురాణ ప్రాధాన్యం ఉన్న పిఠాపురం పట్టణానికి దేశంలోని సుదూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో యాత్రికులు వస్తుంటారని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. అమృత్ భారత్ పథకం కింద స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే యాత్రికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజానికి, పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ మొదటి నుంచి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో పిఠాపురంలో పర్యటించినప్పుడు ఆయన క్షేత్రస్థాయిలో స్టేషన్‌ను పరిశీలించారు. ఆ సమయంలో స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, దుర్గంధం వెదజల్లడం గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఆనాడే స్టేషన్ రూపురేఖలు మార్చాలని ఆయన నిశ్చయించుకున్నారు. పవన్ కల్యాణ్ అభ్యర్థన పట్ల కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయడంతో, ఇక పిఠాపురం స్టేషన్ సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. ఈ నిధులతో స్టేషన్ ప్రధాన భవనం, ముఖద్వారం నిర్మాణం, ప్లాట్‌ఫారమ్‌ల అభివృద్ధి, కొత్త షెల్టర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతి గది, అత్యాధునిక టాయిలెట్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, కేబులింగ్ పనులను కూడా పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. తాను అడిగిన వెంటనే పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఆమోదం తెలిపి, నిధులు మంజూరు చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, తక్షణం స్పందించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కూడా పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

**మొదటి పేజీ తరువాయి**

## నాసా ఆర్టెమిస్–2 సంచలనం... చంద్రుడిని దాటి సరికొత్త చరిత్రకు సిద్ధం!

రికార్డు కంటే ఇది 4,102 మైళ్లు ఎక్కువ. దీంతో మానవ అంతరిక్ష యానంలో ఇది ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. నాసా వ్యోమగాములు రీడ్ వైజ్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్‌తో పాటు కెనడియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన జెరెమీ హాన్సెన్ ఈ బృందంలో ఉన్నారు. దాదాపు 10 రోజుల పాటు సాగే ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి చీకటి భాగం (ఫార్ సైడ్) మీదుగా ప్రయాణిస్తారు. ఆ సమయంలో చంద్రుడు రేడియో సిగ్నల్లను అడ్డుకోవడం వల్ల కొద్దిసేపు భూమితో సంబంధాలు తెగిపోతాయి. ఈ ప్రయాణంలో చంద్రుడి అంచుల నుంచి భూమి ఉదయించడం (ఎర్త్‌రైజ్) వంటి అరుదైన, అద్భుతమైన దృశ్యాలను తమ కెమెరాలలో బంధించనున్నారు. 2028 నాటికి చంద్రుడిపై మళ్లీ మనిషిని దించాలనే బృహత్తర లక్ష్యంతో నాసా చేపట్టిన ఆర్టెమిస్ కార్యక్రమంలో ఈ యాత్ర ఒక కీలక ముందడుగు. భవిష్యత్తులో చంద్రుడిపై దీర్ఘకాలిక స్థావరం ఏర్పాటు చేయడం, అంగారక గ్రహ యాత్రలకు సన్నాహాలు చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశాలు. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ నుంచి శాస్త్రవేత్తలు ఈ మిషన్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

## త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం

మొదలయిందని... ఇక్కడి ప్రజలు ఇచ్చిన ధైర్యంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ఆయన వరాల జల్లు కురిపించారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలను నిర్బంధించే సంస్కృతి ఉండేదని, కానీ తమ 'ప్రజాపాలన'లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా వేదికలపై మాట్లాడే అవకాశం కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. పార్టీలకు అతీతంగా, తమ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో కూడా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు విమానాశ్రయం రాబోతోందని, వీలైతే జూన్ 2వ తేదీన దీనికి శిలాఫలకం వేస్తామని ప్రకటించారు. వేలాది ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పారిశ్రామికవాడను ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నామని, దీని ద్వారా స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. తమ్మిడిహెట్టి నుంచి ప్రాణహిత ప్రాజెక్టును తిరిగి ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో త్వరలోనే యూనివర్సిటీని నిర్మిస్తామని, అలాగే బాసర క్షేత్రాన్ని దేశంలోనే గొప్పగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ. 10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం వేగంగా కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2027 మార్చి వరకు జిల్లాల సరిహద్దు మార్పులకు అవకాశం లేదని, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ వేసి బోథ్ రెవెన్యూ డివిజన్ వంటి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు.

## ఇది భారతదేశం గర్వించదగిన రోజు

దేశ అణు కార్యక్రమం మూడో దశకు మార్గం సుగమం అయిందని ప్రధాని పేర్కొన్నారు. మన దేశంలో అపారంగా ఉన్న థోరియం నిల్వలను సద్వినియోగం చేసుకోవడంలో ఇదొక నిర్ణయాత్మకమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ విజయం వెనుక ఉన్న శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని కొనియాడుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పరిణామంతో అణు ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధి దిశగా మరో పెద్ద అడుగు వేసినట్లయింది.

## మూడు రోజుల క్రీడా సంబరం ముగింపు.. పోలీసుల ప్రతిభకు ఐజీ ప్రశంసలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :06**

అనకాపల్లి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి రేంజ్ ఐజీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడల్లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. కసింకోట పోలీస్ స్టేషన్‌కు చెందిన పి.సి. పి. శ్రీనివాసరావు ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, పోలీసుల విధుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందించి, విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి దోహదపడతాయని చెప్పారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బందిలోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు. గెలుపోటములకు మించినది క్రీడా స్ఫూర్తి అని, ఇదే ఉత్సాహంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్రలో సేవలతో గుర్తింపు...

### జె. కనక దుర్గ లక్ష్మీకి

### ఐ. హెచ్.ఆర్ లో అదనపు బాధ్యతలు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 06**

అంతర్జాతీయ మానవ హక్కుల (ఐ.హెచ్.ఆర్) సంస్థలో ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న జె. కనక దుర్గ లక్ష్మీ కి సంస్థ మరొక కీలక బాధ్యతను అప్పగించింది. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సకాలంలో పరిష్కరిస్తూ, సేవా భావంతో ముందుకు సాగుతున్న ఆమె పనితీరును గుర్తించిన (ఐ. హెచ్.ఆర్)ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్‌గా నియమించింది. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా జె. కనక దుర్గ లక్ష్మీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌గా పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న తనపై నమ్మకం ఉంచి మరింత బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో మరింత కృషి చేస్తానని, సంస్థ ప్రతిష్టను మరింత పెంచేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఐ. హెచ్.ఆర్ ప్రతినిధులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## మాదల బొందుగుడ గ్రామంలో రోడ్డు మంజూరు చేయలి



**అరకు, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 06**

అల్లూరి జిల్లా, అరకువ్యాలీ మండలం,మాదల గ్రామ పంచాయతీ బొందుగూడలో రోడ్డు మంజూరు చేయలని గ్రామస్తులు మరియు గిరిజన సంఘం నాయకులు, రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు రమేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతదేశంలో గిరిజన గ్రామాలలో అనేక ప్రాంతంలో, విద్య,వైద్యం అందని ప్రాంతలు అనేక గ్రామాలున్నాయి అధికర ప్రతినిధులు అరకు గిరిజన ప్రాంతంలో డోలిమోత లేకుండా గిరిజన ప్రాంతంలో పూర్తి స్థాయిలో నిర్వర్యం, చేస్తూన్నాము అన్నారు కావున ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రతి గిరిజన గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించెల చర్య తీసుకో ఓవాలని స్థానిక గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమనికి మాదల పంచాయతీ గిరిజన సంఘం నాయకులు కుమిడి రమేష్ గ్రామస్తులు రాము,రాజు, మహిళలు పాల్గోన్నారు.

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో**

**334 వినతులు అందజేసిన ప్రజలు**

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 06**

పీజీఆర్ఎస్ వేదికగా ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని, నాణ్యమైన రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో ఆయన డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏడీసీ సత్యవేణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుల పరిష్కారంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అధికారులు పిటిషనర్లతో నేరుగా మాట్లాడాలని, పదేపదే వచ్చే ఫిర్యాదుల విషయంలో సునిశిత పరిశీలన చేయాలన్నారు. గడువు దాటక ముందే సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 334 వినతులు నమోదయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59, జీవీఎంసీకు చెందినవి 83, పోలీస్ శాఖకు చెందినవి 23, ఇతర శాఖలకు చెందినవి 169 వినతులు ఉన్నాయి. పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ తో పాటు డీఆర్వో, ఏడీసీ ప్రజల నుంచి వినతులు స్వీకరించగా, రెవెన్యూ క్లినిక్ లో ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.



# సామాజిక సమతామూర్తి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్

# ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం

### - నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ 05**

భారతదేశ కీర్తి కిరీటంలో అలుపెరగని పోరాట యోధుడిగా, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన సామాజిక విప్లవకారుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత ప్రస్థానం భారతదేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు. కుల వివక్ష, సామాజిక అంటరానితనం వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఆయన పట్టుదల నేటి తరానికి గొప్ప పాఠమని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషించిన పాత్ర అద్వితీయమని పేర్కొంటూ, రక్షణ మంత్రిగా 1971 యుద్ధ సమయంలో ఆయన ప్రదర్శించిన ధైర్యం, అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశాన్ని ఆహార సంక్షోభం నుంచి బయటపడేలా చేసిన 'హరిత విప్లవం' ఆయన దూరదృష్టికి నిదర్శనమని సీపీ గుర్తుచేశారు.



అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన తీసుకువచ్చిన చట్టాలు, సంస్కరణలు నేటికీ సామాజిక న్యాయానికి పునాదులుగా నిలిచాయని



తెలిపారు. కేవలం ఒక వర్గానికే కాకుండా, దేశంలోని కార్మికులు, కర్షకులు మరియు అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన 'సమతా మూర్తి'గా జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు.

# బిందెలతో బతుకుబండి...

# నీటి కోసం కన్నీటి పోరాటం!

## మంచినీళ్లు ఇవ్వండి మహా ప్రభో



**సిటిజన్ టైమ్స్,రావికమతం, ఏప్రియల్ :06**

ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయని మరోసారి స్పష్టమవుతోంది. రవికమతం మండలంలోని గర్నికం కాలనీలో తాగునీటి కోసం ప్రజలు పడుతున్న యాతనలు మానవత్వానికే సవాల్‌గా మారాయి. ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యతో అల్లాడుతున్న మహిళలు చివరకు ఖాళీ బిందెలతో రోడ్లెక్కి నిరసన చేపట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. కాలనీలో సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్నాయి. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్నప్పటికీ, ప్రాథమిక అవసరమైన తాగునీరు అందకపోవడం అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. మూడేళ్ల క్రితం జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి పైపులు అమర్చినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల వ్యయం చేసి ఏర్పాటు చేసిన పైపులు ఇప్పుడు "డెకరేషన్"గా మారాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలనీలో ఉన్న మూడు హ్యాండ్ పంపుల్లో రెండే పనిచేస్తుండగా, అవి కూడా తీవ్ర శ్రమతో మాత్రమే నీరు ఇస్తున్నాయి. వృద్ధులు, మహిళలు గంటల తరబడి క్యూలో నిలబడి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. చాలా మంది రోజువారీ కూలి పనులు వదిలేసి నీటి కోసం తిరగాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఎదురయ్యే ఇబ్బందులతో విసిగిపోయిన మహిళలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పథకాలు ప్రకటించడం సులభం... కానీ అమలు ఎక్కడ?" అంటూ ప్రశ్నిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా, అధికారులు స్పందించకపోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మండల అభివృద్ధి కార్యాలయం ముందు భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని మహిళలు హెచ్చరించారు. అవసరమైతే రోడ్డుపై దిగిపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



# భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 16




ఈ ఆర్టికల్‌ను మొదట ఆర్టికల్ 10 గా రూపొందించారు, ఆ తర్వాత 1948 నవంబర్ 30న దీనిపై చర్చించి, ప్రస్తుత ఆర్టికల్ 16గా అమలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలను కల్పించడానికి, మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం, వంశం లేదా నివాసం ఆధారంగా ఎలాంటి అనవసర వివక్షను నిషేధించడానికి ఈ ఆర్టికల్‌ను రాజ్యాంగంలో చేర్చారు. పౌరులందరినీ సమానంగా, న్యాయంగా చూసే సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాన్ని స్థాపించడమే దీని లక్ష్యం. సమాజంలోని వెనుకబడిన తరగతులకు చెందిన పౌరులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఈ రిజర్వేషన్ల విధానం ఎవరికీ ప్రయోజనం చేకూర్చడం లేదా సమాజంలోని ఏ వ్యక్తి పట్ల అనవసరంగా వివక్ష చూపడం కాదు. గతంలో నిరంతరం దుర్విచారణకు, వివక్షకు గురైన వెనుకబడిన మరియు అణగారిన వర్గాల ప్రజలు తమను తాము ఉన్నతీకరించుకోవడానికి సహాయపడే ఒక సానుకూల వివక్షగా ఈ రిజర్వేషన్ల విధానాన్ని పరిగణిస్తారు.

**భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 యొక్క వ్యాఖ్యానం**

ఆర్టికల్ 16లోని క్లాజ్ (1): సమానత్వ సాధారణ సూత్రం ఆర్టికల్ 16 (1) రాష్ట్రం క్రింద ఏదైనా పదవికి 'నియామకం' లేదా 'ఉద్యోగం'కు సంబంధించిన విషయాలలో అవకాశాల సమానత్వాన్ని హామీ ఇస్తుంది. ఇది ప్రభుత్వం/రాష్ట్రానికి సంబంధించిన లేదా ప్రభుత్వం/రాష్ట్రం కలిగి ఉన్న కార్యాలయాలు లేదా ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తుంది. ఇది వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు మరియు నియామకాల కోసం యోగ్యత ఆధారిత ఎంపిక వ్యవస్థలు లేదా నియామక పద్ధతులకు మూలస్తంభంగా పనిచేస్తుంది.

ఆర్టికల్ 16(2) ప్రకారం, ఏ పౌరుడూ కేవలం కులం, జాతి, మతం, లింగం, వంశం, నివాసం లేదా జన్మస్థలం ఆధారంగా వివక్షకు గురికాకూడదు లేదా రాజ్యం క్రింద ఉన్న ఏ కార్యాలయంలోనైనా ఉద్యోగానికి అనర్హుడిగా పరిగణించబడకూడదు.

ఆర్టికల్ 16(3) ప్రకారం, పార్లమెంటు చట్టం ద్వారా కొన్ని ఉద్యోగాలకు నివాసితులను ఒక అర్హతగా పరిగణించవచ్చు.

ఆర్టికల్ 16(4) ప్రకారం, రాష్ట్రం కింద ఉన్న సేవల్లో తగినంత ప్రాతినిధ్యం లేదని రాష్ట్రం భావించే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు లేదా ఏవైనా వెనుకబడిన తరగతుల పౌరుల కోసం రాష్ట్రం పోస్టులను రిజర్వ్ చేయవచ్చు.

**ఆర్టికల్ 16 ఉల్లంఘనపై BNS మరియు BNSS ప్రకారం ఒక చిన్న ఉదాహరణ**

ఒక ప్రభుత్వ అధికారి అర్హత ఉన్న అభ్యర్థికి కేవలం అతని కులం లేదా మతం కారణంగా ఉద్యోగం నిరాకరించి, మరొకరికి అక్రమంగా ఆ పోస్టు ఇచ్చారు. అప్పుడు సదరు అధికారిపై దీచీూ సెక్షన్ 198 (ప్రభుత్వ ఉద్యోగి చట్టాన్ని ఉల్లంఘించి నష్టం కలిగించడం) మరియు సెక్షన్ 318 (మోసం) కింద క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చు. అదేవిధంగా బాధితుడు దీచీూ సెక్షన్ 173 ప్రకారం ఎక్కడి నుండైనా ఈ - ఆఫ్.ఐ.ఆర్ నమోదు చేయవచ్చు. ఒకవేళ పోలీసులు స్పందించకపోతే, దీచీూ సెక్షన్ 175 ద్వారా బాధితుడు నేరుగా కోర్టును ఆశ్రయించి విచారణ కోరవచ్చు. దీనివల్ల అభ్యర్థికి రాజ్యాంగపరమైన ఆర్టికల్ 16ప్రకారం సమాన అవకాశం దక్కడమే కాకుండా, వివక్ష చూపిన అధికారికి జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది.

**జె. కనక దుర్గ లక్ష్మీ**

**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)**

**ఉత్తరాంధ్ర ఇంచార్జ్.**

## బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలి

**23 మందికి కారుణ్య నియామక**

**పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్**





**విశాఖపట్టణం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 06**

బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలని కారుణ్య కోటా కింద నియమితులైన అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. పనితీరులో నిబద్ధత కనబరచాలన్నారు. జాబ్ చార్ట్ పై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ చనిపోయిన సిబ్బంది తాలూక కుటుంబ సభ్యులు (భార్య/వారి పిల్లలకు) 23 మందికి కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం వీసీ హాలులో నియామక పత్రాలు అందజేశారు. వారిలో డిగ్రీ పాస్ అయిన ఎనిమిది మందికి సచివాలయంలో, ఏడుగురికి కలెక్టరేట్ లో, ఒక్కరికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన ఏడుగురికి వివిధ ప్రభుత్వ శాఖలలో కారుణ్య నియామకాల ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం. బి. అప్పలనాయుడు, కలెక్టరేట్ ఇన్ఛార్జి ఏవో ఆనంద్ కుమార్, ఆర్టీసీ పీవో తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, కలెక్టరేట్ ఎ.సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాంటబుల్ పెన్ ఇనిషియేటివ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జీవీఎంసీ అదనపు కమిషనర్లు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 6**

నగర పరిధిలో ప్లాస్టిక్ పెన్ను ల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్లాంటబుల్ పెన్ను ల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడగలుతామని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి నల్లనయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన చేంజ్ స్పియర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లాంటబుల్ పెన్ ఇనిషియేటివ్ పోస్టర్ ను జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి ,ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్లాస్టిక్ పెన్నుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలమైన ప్లాస్టిక్ ప్లాంటబుల్ పెన్నుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న చేంజ్ స్పియర్ ఫౌండేషన్ వారి కృషి అభినందనీయమని, చేంజ్ స్పియర్ ఫౌండేషన్ మొదటి దశగా లక్ష ప్లాంటబుల్ పెన్నులను విద్యార్థులకు అందించే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఇటువంటి ప్లాస్టిక్ రహిత వస్తువుల వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.

# సమస్యలు ఉత్పన్నం కాకుండా.. విజయవంతంగా చందనోత్సవం

### కీలక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సమీక్ష

### ఎస్.వో.పి. నిబంధనలకు లోబడి ఏర్పాట్లు చేయాలి, నిర్ణయాలు తీసుకోవాలని సూచన





**విశాఖపట్టణం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 06**

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో కీలక శాఖల అధికారులతో సమావేశమైన ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. చందనోత్సవ క్రతువును శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. గతంలో జరిగిన పొరపాట్లు మరలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందజేసిన ఎస్.వో.పి. (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)కు లోబడి అధికారులంతా ఏర్పాట్లు చేయాలని, నిర్ణయాలు తీసుకోవాలని, అంకితభావంతో పని చేయాలని పేర్కొన్నారు. సమీక్షలో భాగంగా ముందుగా గత సమావేశాల్లో చర్చించిన అంశాలు, చందనోత్సవ వేడుకలో నిర్వహించే సంప్రదాయ ఘట్టాలపై దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆలయ పండితులు కలెక్టర్ కు వివరించారు. అన్ని అంశాలను కూలంకషంగా విన్న కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవ నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను పోలీస్ శాఖ పర్యవేక్షించాలని, బస్సు సర్వీసుల విషయంలో ఏపీఎస్ ఆర్టీసీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్.వో.పి. మేరకు టిక్కెట్లను ముద్రించాలని, రూ.1500, 1000 టిక్కెట్లపై పికప్, డ్రాపింగ్ పాయింట్ వివరాలను తెలిపాలని సూచించారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాసులు జారీ చేయాలన్నారు. తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం దుకాణాలను తాత్కాలింగా మూసివేసే విషయంలో గత నియమాలను పాటించాలని చెప్పారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల కల్పనలో ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రక్రియలను ఏప్రిల్ 17 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. దాతలు పెట్టే ఫుడ్ కౌంటర్లను ఫుడ్ సేఫ్టీ అధికారుల సాయంతో తనిఖీ చేయాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, జీవీఎంసీ సీఎం నరేశ్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, డీఎంహెచ్వో పి. జగదీశ్వరరావు ఇతర అధికారులు

# మేఘద్రి గడ్డ డ్యామ్ వద్ద అప్రమత్తమైన పోలీసులు

### – ప్రజల ప్రాణ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు





**పెందుర్తి, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :06**

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేఘద్రిగడ్డ డ్యామ్ వద్దకు ఇటీవల సందర్శకులు అధిక సంఖ్యలో చేరుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పలు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. డ్యామ్ పరిసర ప్రాంతాలలో ఎవరూ నీటిలోకి దిగకుండా ఉండేందుకు బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లను ప్రత్యేకంగా నియమించి కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా, సందర్శకులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ నీటిలోకి వెళ్లకూడదని స్నేహపూర్వకంగా సూచనలు అందిస్తున్నారు. ఇంకా, ప్రజలు సులభంగా గమనించే విధంగా డ్యామ్ పరిసర ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ బోర్డులపై నీటిలో ఈత నిషేధం ప్రాణాపాయం ఉంది వంటి హెచ్చరికలు స్పష్టంగా పేర్కొనబడ్డాయి. పోలీసు సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ "జాగ్రత్తే ప్రాణ రక్షణకు తొలి అడుగు" అనే సందేశాన్ని తెలియజేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పెందుర్తి పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి చర్యల ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు.

# ఏప్రిల్ 13న భీమిలి జోన్ లో బహిరంగ వేలం నిర్వహణ

### – భీమిలి జోనల్ కమిషనర్ విజయ్ కుమార్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 06**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ భీమిలి జోన్ లో సంతపేట, తగరపువలస నందు ఖాళీగా యున్న గ్రౌండ్ ఫ్లోర్ షాపు రూములకు ఏప్రిల్ 13వ తేదిన మధ్యాహ్నం గం.3.00 లకు భీమిలి జోన్ జోనల్ కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని భీమిలి జోనల్ కమిషనర్ విజయ్ కుమార్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. భీమిలి జోన్ వార్డు నెం.1 పరిధిలో ఉన్న సంతపేట, తగరపువలస నందు ఖాళీగా యున్న గ్రౌండ్ ఫ్లోర్ నందు గల షాపు రూము నెం. 2, 3, 4 (జనరల్ కేటగిరీ), షాపు రూము నెం.5 (ఎస్.సి. కేటగిరీ) మూడు సంవత్సరముల కాలమునకు గుత్తకు ఇచ్చేందుకు తేదీ 13-04-2026 మధ్యాహ్నం గం.3.00 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు భీమిలి జోన్ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో నగర సుందరీకరణ లక్ష్యంగా కార్మికులు విధులు నిర్వహించాలి

### -జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య




విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 6

రానున్న స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగర సుందరీకరణ లక్ష్యంగా, విశాఖ నగరం ప్రథమ స్థానం సాధనే గమ్యంగా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన తూర్పు జోన్ 17, 20 వార్డుల పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, స్వచ్ఛ సర్వేక్షన్లో మెరుగైన ర్యాంకు సాధనకు, నగర సుందరీకరణకు పారిశుద్ధ్య కార్మికుల విధులు చాలా కీలకమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రోడ్లు, కాలువలు , కాలనీలు శుభ్రపరచడంతోపాటు వ్యర్థాల సేకరణ, వ్యర్థ పోగులను ఎప్పటికప్పుడు తరలించి నగర పరిశుభ్రతకు కృషి చేయాలని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలిస్తూ విధుల నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలను అందించాలని అదనపు కమిషనర్ తెలిపారు.

## క్రికెట్ గొడవలో రక్తపాతం...

# యువకుడిని కత్తితో దారుణ హత్య








**సిటిజన్ టైమ్స్ విశాఖ/ఆరిలోవ, ఏప్రిల్ 6**

విశాఖపట్నం ఆరిలోవ పరిధిలోని పెద్దగదిలిలో ఆదివారం సాయంత్రం క్రికెట్ మ్యాచ్ గొడవ ఘోర హత్యకు దారి తీసింది. పోలీసుల వివరాల ప్రకారం... క్రికెట్ ఆడుతున్న సమయంలో అజిత్ (23), కిషోర్ (26) మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆ వివాదం మరింత ముదిరి, కిషోర్ ఆగ్రహానికి లోనయ్యాడు. దీంతో పెద్దగదిలి జంక్షన్ వద్ద అందరూ చూస్తుండగానే అజిత్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అజిత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన సీఐ మల్లేశ్వరరావు దర్యాప్తు చేపట్టారు.

# బొట్టు బొట్టును ఒడిసి పట్టుకుందాం





**అరకు, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 06**

నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యచరణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో సియ్యారి దొన్ను దొర. బొట్టు బొట్టునూ ఒడిసి పట్టుకునేలా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని నీటి భద్రతా ప్రాముఖ్యత తెలుసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దొన్ను దొర రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నీటి భద్రత అందరి బాధ్యత అన్నారు. భవిష్యత్ తరాల కోసం ప్రతి నీటి బొట్టును భద్రపరచుకోవాలన్నారు. ప్రధానంగా వర్షాలు పడుతున్న సమయంలో చెరువులు ఎక్కువగా నింపి వాటి ద్వారా భూగర్భ జలాలను పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనికి రైతులు, సాగునీటి సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రణజిల్లేడలో మినీ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే పెదలబుడు, చినలబుడు పంచాయతీలకు సాగు తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. అరకు టౌన్షిప్, పద్మాపురం టౌన్షిప్ కు కూడా అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే రణజిల్లేడ వద్ద మిని రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేయాలని ఇరిగేషన్ డి ఈని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న చెక్ డాములు బలోపేతం చేయడం, కొత్త చెక్ డాములు నిర్మాణానికి డిపిఆర్లు సిద్ధం చేయడానికి సన్నద్ధం కావాలన్నారు. మాడగడ పంచాయతీ పరిధిలో ఉన్న అతిపెద్ద చెరువుకు మరమ్మతులు చేపట్టి దాని లోతు పెంచడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడుతుందన్నారు. ఈ చెరువు మరమ్మతులు చేపడితే వందల ఎకరాలకు నీరు అందించొచ్చు అన్నారు. పద్మాపురం పంచాయతీ రణజిల్లేడు వద్ద అతి పురాతన చెరువు వాడకలో లేకపోవడం వలన పూడిక పోయిందని చెప్పారు. ఆ పూడిక పనులను పూర్తి చేస్తే ఎక్కువ నీటిని అక్కడ నిల్వ చేసుకోవచ్చు అని దొన్ను దొర సూచించారు. ఇరిగేషన్ అధికారులు, సాగునీటి సంఘాల సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరకువేలీ మండల టీడీపీ అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, మాజీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, నియోజకవర్గ టీ ఎన్ యస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దు, మాజీ ఎంపిటిసి వంతల వెంకట్రావు, పెదలబుడు పంచాయితీ టీడీపీ అధ్యక్షుడు బోయి దామోదర్, సిరగం పంచాయతీ అధ్యక్షుడు పూజారి మాణిక్యం, సాగర పంచాయతీ అధ్యక్షుడు కొర్ర బాబురావు, కిల్లో నరేంద్ర, సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీచ్ రోడ్‌లో రేస్ డ్రైవింగ్‌పై కట్టడి..8 వాహనాలు సీజ్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్:06**

నగరంలో రేస్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ప్రతీ శనివారం, ఆదివారం అర్థరాత్రి సమయంలో బీచ్ రోడ్‌లో కొంతమంది యువకులు రేస్ డ్రైవింగ్ చేస్తున్నారనే సమాచారంతో, నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మూడవ పట్టణ ట్రాఫిక్ సీఐ ఎస్. అమ్మి నాయుడు, ట్రాఫిక్ ఎస్ఐ ధనుంజయ నాయుడు మరియు సిబ్బంది బీచ్ రోడ్, స్వర్ణభారతి జంక్షన్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కొంతమంది యువకులు తమ ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చి, భారీ శబ్దాలు చేస్తూ, స్టంట్లు చేస్తూ రేస్ డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈ చర్యల్లో భాగంగా మొత్తం 8 వాహనాలను పట్టుకుని, వాటిపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. సంబంధిత వాహనదారులను కోర్టులో హాజరుపరచనున్నారు. అదేవిధంగా, రేస్ డ్రైవింగ్‌లో పాల్గొన్న ఇతరులను సీసీ కెమెరాల ద్వారా గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా రేస్ డ్రైవింగ్ లేదా ప్రమాదకర స్టంట్లు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 92 ఫిర్యాదులు స్వీకరణ





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :06**

ప్రతి సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు 92 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చి, ఐపీఎస్ ప్రత్యక్షంగా తన కార్యాలయంలో పాల్గొని, నగరంలోని సబ్-డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన సమస్యలను స్వీకరించారు. మొత్తం 92 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా సమర్పించారు. కమిషనర్ ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించి, చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, మోసం కేసులు మరియు సివిల్ వివాదాలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి.

# గొల్లపాలెం టి.డి.పి.గ్రామ కమిటీ ప్రమాణస్వీకారం



**కాకినాడ జిల్లా రూరల్, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 6**

కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామం లో టీడీపీ గ్రామ కమిటీ ప్రమాణస్వీకారం టీడీపీ నాయకులు అంగర కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సభ్యులు గొల్లపాలెం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా నక్కా శ్రీను, ఉపాధ్యక్షులుగా వనమాడి శ్రీను లు అధ్యక్షుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా చంద్రు వీర్రాజు చౌదరి,కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చావ్వకుల నారాయణ మూర్తి (డాక్టర్ బాబు) , టి డి పి నాయకులు సలాది సాయిబాబు, వనుం వీరబ్రహ్మం,అంగర శ్రీను, పలివెల రాజు. సలాది పుష్పవతి,బొమ్మిడి సోమాలమ్మ, దడాల నాగార్జున, కోట తాతబ్బాయి,వల్లు అర్జునరావు పితాని సతీష్ కుమార్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# బడుగువానిలంకలో నదీ కోత నివారణకు పటిష్ట చర్యలు...

**రూ.63కోట్లతో గ్రోయన్ల నిర్మాణం...**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



**ఆలమూరు సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

బడుగువానిలంకలో నదీ కోత నివారణకు రూ.63 కోట్లతో నాలుగు గ్రోయన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆకుల రామకృష్ణ బడుగువానిలంకలో గోదావరిలో గ్రోయిన్ల నిర్మాణాన్ని చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించారు. రిలయన్స్ అనుబంధ సంస్థ రిలయన్స్ పైప్లైన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ గ్రోయన్లను నిర్మించనుంది.గతంలో ఇక్కడ నిర్మించిన రివిట్ మెంట్ 125 మీటర్ల మేర వరదల్లో కొట్టుకుపోయింది.దానిని కూడా పునర్నిమిస్తారు. జూన్లో గోదావరి ప్రభావం వచ్చే సమయానికల్లా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# భారీ వర్షానికి నీటమునిగిన జంక్షన్



**హనుమాన్ జంక్షన్:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :06**

సోమవారం కురిసిన భారీ వర్షానికి హనుమాన్ జంక్షన్ నీటమునిగింది. పగలంతా ఉక్క పోతతో అల్లాడించిన వాతావరణం సాయత్రానికి బలమైన గాలులు తో భారీ వర్షం కురిసింది. వర్షం నీరు పోయే దారులు పూడుకు పోవడం తో కురిసిన వాన నీరు రోడ్లు పై నిలిచి పోయింది.దీంతో వాహన దారులు ఇక్కట్ల కు గురయ్యారు. కేవలం కొంత సేపు వర్షం కురిస్తే నే ఇలా ఉంటే గంటల తరబడి వాన కురిస్తే జంక్షన్ పరిస్థితి ఏమిటో అంటున్నారు.

# అమలాపురంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు అమలాపురం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను అధ్యక్షతన అమలాపురం యర్రమెల్లి వారి వీధిలో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యన్షయణ బిజెపి సీనియర్ నాయకులు యళ్ల దొరబాబు పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్.వి నాయుడు బిజెపి సీనియర్ నాయకులు మోకా వెంకట సుబ్బారావు బిజెపి సీనియర్ నాయకులు విళ్ళ సత్యనారాణ బిజెపి సీనియర్ నాయకులు వీరా ధన్వంతిరి, బిజెపి సీనియర్ నాయకులు సంసని వెంకట రత్న కుమార్, బిజెపి జిల్లా ప్రధనకార్యదర్శి దత్తాత్రేయ బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గనిశెట్టి అరవింద్, బీజేవైఎం జోనల్ ఇంచార్జి కొండేటి ఈశ్వర్ గౌడ్ చిటురి రాజశ్వరి కాసిన పనెంద్ర కట్ట నారాయణ మూర్తి దేవదాసు నాగార్జున ప్రసాద్ ఓలేటి పరమాష్ ,పేరాబత్తుల సుబ్బారావు, బిందు మాధవ్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# రెండు దశాబ్దాల తర్వాత యారాడలో ఐదు శాఖల సంయుక్త పరిశీలన... జెట్టి నిర్మాణానికి మళ్లీ ఊపిరి

## మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం -టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 06**

యారాడ తీరప్రాంతంలో ప్రతిపాదిత ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణంపై బహుళ శాఖల సంయుక్త పరిశీలన ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ స్థాయిలో ఐదు శాఖలు సమన్వయంతో నిర్వహించిన ఈ పరిశీలన మత్స్యకారుల అభ్యున్నతికి కీలక మలుపుగా మారుతుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. యారాడ వద్ద గంగవరం, దిబ్బపాలెం ప్రాంతాల మత్స్యకారులకు ఫిషింగ్ జెట్టీ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేపట్టిన సందర్భంగా, స్థానిక మత్స్యకారుల అవసరాలు, బోట్ల సంఖ్య, జీవనోపాధి పరిస్థితులపై పల్లా శ్రీనివాసరావు ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఈ సంయుక్త పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి ప్రధాన ఇంజినీర్ పద్మశ్రీ, మండలి సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, విశాఖ పోర్ట్ ఆథారిటీ సూపరింటెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, గంగవరం పోర్టు జనరల్ మేనేజర్ బాపూజీ, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, గంగవరం, దిబ్బపాలెం మత్స్యకార ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ యారాడలో ఫిషింగ్ జెట్టి, బ్రేక్‌వాటర్ల నిర్మాణం మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే కీలక






మౌలిక సదుపాయమని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడంతో పాటు భద్రతను పెంచడంలో ఈ ప్రాజెక్టు ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే సంబంధిత అధికారులు తక్షణమే సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించి, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు అమలులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీరప్రాంత అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం పట్ల కట్టుబడి పనిచేస్తోందని పల్లా పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పునరుద్ధరించి, శాఖల సమన్వయంతో వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. బహుళ శాఖల సమిష్టి కృషితో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపు వస్తోందని అన్నారు. యారాడ ప్రాంతాన్ని మత్స్యకార రంగంలో అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ప్రజల రక్షణే ధ్యేయం...

## నేరాల ఛేదనలో దూసుకెళ్తున్న సీఐ దివాకర్ యాదవ్

**మహారాణి పేట, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :06**



విశాఖ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి, ప్రజలకు భరోసానిచ్చే విధంగా పోలీసింగ్‌ను ముందుకు తీసుకెళ్తున్న మహారాణిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీఐ దివాకర్ యాదవ్ తన విధుల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి సమర్థవంతమైన నాయకత్వం, క్రమశిక్షణ, నేరాలపై కఠిన వైఖరితో ఆయన పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారు. ముఖ్యంగా మిస్సింగ్ కేసులు, దొంగతనాల వంటి సున్నితమైన కేసుల్లో వేగవంతమైన చర్యలు తీసుకుంటూ, వెబ్‌సైట్‌లో నమోదైన ఆధారాల ప్రకారం అనేక కేసులను ఛేదించి బాధితులకు న్యాయం చేకూర్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సీసీ కెమెరాల విశ్లేషణ, ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ బలోపేతం ద్వారా నేరస్తులను గుర్తించడం లో ఆయన చూపుతున్న చొరవ ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఐ దివాకర్ యాదవ్, పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా మార్చారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కాలనీలు, అపార్ట్మెంట్లు, వ్యాపార ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, నేరాల నివారణకు ప్రజలను భాగస్వామ్యంగా మార్చుతున్నారు. మహిళల భద్రత, వృద్ధుల రక్షణ, యువతలో చట్టాలపై అవగాహన పెంపు వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రాత్రి పహారా, పటిష్టమైన బీట్ వ్యవస్థ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వంటి చర్యలతో నేరాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇదివరకు ఎస్ఐగా నర్సీపట్నంలో సేవలు అందించిన సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయం. అనంతరం అనకాపల్లిలో సీఐగా, శ్రీకాకుళం జిల్లా ఆమదలవలసలో సీఐగా విధులు నిర్వహిస్తూ కూడా పలు కీలక కేసులను ఛేదించి తన ప్రతిభను చాటుకున్నారు. ప్రతి నియామకంలోనూ ఆయన పని తీరు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకుంది.ప్రస్తుతం మహారాణిపేట పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సీఐ దివాకర్ యాదవ్ చేస్తున్న కృషి ప్రజలకు భరోసా కలిగిస్తోంది. "ప్రజల సహకారం లేకుండా పోలీసింగ్ పూర్తికాదు" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న ఆయన, పోలీస్–ప్రజల మధ్య విశ్వాసాన్ని బలోపేతం చేస్తున్నారు. నేరాల నియంత్రణ, వేగవంతమైన దర్యాప్తు, ప్రజా సేవల పట్ల అంకితభావం ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ సీఐ దివాకర్ యాదవ్ మహారాణిపేట పోలీసింగ్‌కు కొత్త దిశను చూపిస్తున్నారు. ఆయన సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల హక్కుల ఉల్లంఘన

## - బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ ఆర్ 6**

అంబాజీపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సిహెచ్. మణికంఠ గోతులు తీసే పనిలో పాల్గొనాల్సిందిగా ఆ క్రమంలోనే గుణపం తగిలి మధ్య వేలు తీవ్రంగా గాయపడిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం బాలుడు అనిల్ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి డా. నాగ మానస ఈరోజు ఆసుపత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా "బాలుడితో ఎవరు ఈ పనులు చేయించారు? ఎందుకు చేయించారు?" అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టారు. విచారణలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం స్పష్టంగా బయటపడింది. బాలుడిని ప్రమాదకరమైన పనుల్లో పాల్గొనేటట్లు ప్రేరేపించడం ద్వారా బాలల భద్రత పట్ల ఘోరమైన నిర్లక్ష్యం ప్రదర్శించినట్టు తేటతెల్లమైంది. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. పాఠశాల పరిధిలో బాలల చేత ఇలాంటి పనులు చేయించడం చట్టవిరుద్ధమని, ఇది బాలల హక్కులపై ప్రత్యక్ష దాడి అని కమిషన్ సభ్యురాలు స్పష్టం చేశారు.ఈ ఘటనపై సమగ్ర నివేదిక తయారు చేసి బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్టు తెలిపారు. "పాఠశాలలు విద్యకు మాత్రమే పరిమితం కావాలి -- బాలల ప్రాణాలతో చెలగాటం అనుమతించబడదు" అని నాగ మానస స్పష్టంగా హెచ్చరించారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**పెద్ద తిప్ప సముద్రం, సిటిజన్ టైమ్స్, ఏప్రిల్ 6**




బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం జ్యోతి చౌక్ లో జెండా ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మేడ ముకుంద బాబు మాట్లాడుతూ సుపరిపాల నే లక్ష్యంగా సేవయే పరమావధిగా దేశమే ప్రథమం అంటూ జన సంఘ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుని నిరంతరం శ్రమిస్తున్న కోట్లాదిమంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం భారత్ మాతాకీ జై వందేమాతరం నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అను నినాదాలతో జ్యోతి బస్టాండ్ లో హోరెత్తించారు ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నేత రంగారెడ్డి షౌకత్ బీజేవైఎం కార్తీక్ రఘునాథ్ మురళి కృష్ణమూర్తి సుబ్బన్న మగ్గాల నాగరాజు నాగ అమర్నాథ్ రెడ్డి తుపాకుల ఉమా నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరి...

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు






**శ్రీకాకుళం,సిటిజన్ టైమ్స్,ఏప్రియల్ 06**

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంపొందించడంతో పాటు అక్రమ రవాణాను అరికట్టే దిశగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో సోమవారం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను వాహనదారులకు వివరించి, రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చెత్త సమస్యకు ప్లాస్మా టెక్నాలజీ శాశ్వత పరిష్కారం

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

అమలాపురం వంటి డెల్టా ప్రాంతాలలో డంపింగ్ యార్డులు నిర్వహణకు స్థలాలు కొరత ఉన్నచోట్ల పెరుగుతున్న వ్యర్థాల సమస్యకు ప్లాస్మాటెక్నాలజీ ఒక శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక డంపింగ్ యార్డును సందర్శించి ప్లాస్మా టెక్నాలజీతో తడి పొడి చెత్తలను ప్రాసెసింగ్ చేసే యూనిట్ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజు లలో యూనిట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని గుత్తేదారుడు సందీప్ రెడ్డి ని ఆదేశించారు. వెంటనే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీరు బి. రాజేశ్వరిని ఆదేశించారు. పర్యావరణానికి హాని చేయకుండా ఉన్న ఈ టెక్నాలజీ విధానం భవిష్యత్తులో మరింత కీలకం కానుందన్నారు.ప్లాస్మా టెక్నాలజీ ద్వారా తడి, పొడి చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యంత ఆధునిక, సమర్థవంతమైన మార్గాల్లో ఒకటన్నారు. సాధారణ పద్ధతుల్లాగా ఇక్కడ చెత్తను వేరు చేయాల్సిన అవసరం పెద్దగా ఉండదు. చెత్తను పారబోయడానికి పెద్ద పెద్ద భూములు అవసరం ఉండదని, ఇది 95% వరకు చెత్త పరిమాణాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్లు, తాసిల్దార్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై రాజీ లేదు..డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సమీక్ష



కోనసీమ జిల్లా, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్:06

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని జిల్లా



పోలీస్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో శాంతిభద్రతలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న పోలీసింగ్ విధానాలు, నేర నియంత్రణ చర్యలు, ప్రజా భద్రత అంశాలపై ఆయన అధికారులు నుండి వివరాలు సేకరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ రాహుల్ మీనా డీజీపీకి వివరించారు. నేరాల నియంత్రణ, చట్టవిరుద్ధ కార్యకలాపాల అరికట్టడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ కమ్యూనిటీ పోలీసింగ్ వాహనాన్ని పరిశీలించారు. పోలీసింగ్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయడం అత్యంత అవసరమని, ప్రజలతో పోలీసుల సంబంధాలు బలోపేతం కావాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని డీజీపీ స్పష్టం చేశారు. నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టం అమలు విషయంలో నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజీ జీవీకే అశోక్ కుమార్, అదనపు డీజీ మధుసూదన రెడ్డి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కాలనీవాసుల ఆందోళన

### కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలను మున్సిపాలిటీలో విలీనం చేయాలి అని డిమాండ్ చేస్తున్న కాలనీవాసులు.




కొండపల్లి ( సిటిజన్ టైమ్స్) ఏప్రియల్ :06

మా కాలనీలకు మౌలిక సదుపాయాలు అందించకపోతే రాబోయే ఎలక్షన్లనూ బాయికాట్ చేస్తామని డిమాండ్ చేస్తున్న కాలనీవాసులు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, గత ప్రభుత్వ హయాంలో గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు, ఈలప్రోలు, కొండపల్లి, పరిసర ప్రాంత వాసులకు, ఈలపోలు గ్రామంలో జగనన్న కాలనీ పేరుతో ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది, ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న కూడా, తాగునీరు, కరెంటు, రోడ్లు, డ్రైనేజీలు, ఎటువంటి మౌలిక సదుపాయాలకు నోచుకోలే దని కాలనీ వాసుల ఆందోళన. మా కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించకపోతే రేపు రాబోయే రోజుల్లో ఎలక్షన్ నీ సైతం బాయ్ కట్ చేస్తామని డిమాండ్ చేస్తున్న కాలనీవాసులు.

## ప్రతి రైతుకి అండగా ఉంటా ఎమ్మెల్యే



లింగపాలెం ( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :06:

ఏలూరు జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో లింగపాలెం మండలంలో పూర్తిగా పంట నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్కజొన్న పంట వర్షం కారణంగా తడిచిపోవడం వల్ల ప్రతి రైతుకు నష్టపరిహారం మందెల తన వంతు కృషి చేస్తానని రైతులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ధర్మాజీ గూడెం లో వివిధ మొక్కజొన్న ఫ్యాక్టరీల వద్దకు వెళ్లి పరిశీలించి చేతికి వచ్చిన పంట వల్ల నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చారు. పంట నష్టం అంచనా వేసేందుకు అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో రేపటి నుంచి పర్యటించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా అండగా నిలుస్తామని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మన ఊరు మన జెండా

లింగపాలెం (సిటిజెన్ టైమ్స్) ఏప్రియల్: 06:

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం , వెంకటాపురం గ్రామాలలో బిజెపి ఆవిర్భావ వేడుకలు సోమవారం జరిగాయి ఈ సందర్భంగా పార్టీ జెండాను బిజెపి నాయకులు ఆవిష్కరించారు అనంతరం మన ఊరు మన జెండా అనే కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నీటి సంఘాల భాగస్వామ్యంతో వంద రోజులు యాక్షన్ ప్లాన్

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6

నీటి సంరక్షణ–జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండా గా 100 రోజుల కార్యాచ రణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు, గ్రామీణ నీటి సరఫరా, డ్రైనేజీ, డ్వామా, భూగర్భ జల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి" నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత"అనే అంశంపై 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన నీటి సంరక్షణ కార్యక్రమాల గుర్చి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల మూడో 3న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 88 ప్రకారం వంద రోజు లు కార్యాచరణ ప్రణాళికలు అమలుకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలన్నారు. నీటి భద్రత- సాగు నీటి సంఘాల బాధ్యత పేరుతో నీటి సంరక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. ఆ దిశగా అధికారులు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాల్సి ఉందన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులతో కమిటీ సమావేశం నిర్వహించి వందరోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించాలనీ ఆదేశించారు. తదుపరి యాక్షన్ ప్లాన్ అమలు అయ్యేలా నీటి సంఘాలు భాగస్వామ్యంతో కమిటీ కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తం గా ఉన్న సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించాలన్నారు. ఇరిగేషన్, పంచాయతీ రాజ్, డ్రైనేజీ సమన్వయంతో నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం చేపట్టాలన్నారు.నీటి భద్రతకు ప్రజల భాగస్వామ్యం ఉండాలనీ, దీనికైసాగునీటి సంఘాలు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి చుక్కను ఒడిసి పట్టుకోవాలనీ ప్రతి బొట్టును సంరక్షించుకోవాలన్నారు. భూగర్భ జలాలను పెంచాలన్నారు. వాటర్ సెక్యూర్టీ ఇవ్వగలిగితే మిగిలిన రంగాల్లో అభివృద్ధి ఆటోమేటిగ్గా జరుగుతుందన్నారు. తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీళ్లు అందిం చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు..ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలనీ పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. గుర్రపు డెక్క తొలగిం చాలని, కాల్వలను క్లియర్ చేయాలన్నారు. 100 రోజుల్లో మిషన్ అప్రోచ్ తో పని చేయాలన్నారు. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందనీ కొద్దిపాటి శ్రద్ధగా పెడితే నీటి సమస్య లేకుండా చేయవచ్చునన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో సాగునీటి సంఘాలు సమన్వయంతో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ పర్య వేక్షక ఇంజనీర్ భక్తులు వెంకటరమణ ఈ ఈ వెంకటేశ్వరరావు, డ్రైనేజీ విభాగం ఈ ఈ ఎన్ వి కిషోర్ ఆర్డబ్ల్యూఎస్ పర్యవేక్షక ఇంజనీర్ ఏవీఎస్ రాజన్, పంచాయతీరాజ్ ఎస్.ఈ, పి.రామ కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఏ పి డి డి రాంబాబు డి ఎల్ డి వో లు తదిత రులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలకు తక్షణ పరిష్కారం

### ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజాభిమానాన్ని చాటింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 80 అర్జీలు అందాయి. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ఎటువంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేస్తూ, పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన ప్రాథమిక బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6

ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపే విధంగా నిర్దిష్ట గడువు లోపు సమస్య పరిష్కారానికి కృషిచేయాలనీ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్డిఓ మమ్మీ, డి ఎల్ డి వో లు అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చే ప్రతి ఆర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువు లోగా సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 178 అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కు అత్యంత ప్రాధాన్యమి స్తోందని. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సమన్వయంతో అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలోపారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులుగా తమదైన ముద్ర వేయాలన్నారు.ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పారదర్శకమైన పాలన అందించాలని క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలు సుకుంటూ త్వరితగతిన పరిష్కరించడంలో తమ దైన ముద్ర వేస్తూ ప్రజా సేవే పరమావధిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు డిఎం హెచ్ ఓ దుర్గారావు దొర, డి సి హెచ్ ఎస్ కార్తీక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ రాజన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ఉదయభాస్కర్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు బజార్ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష



అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6

స్థానిక రైతు బజార్ వద్ద సరిహద్దు గోడ నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రైతు బజార్ అభివృద్ధి పనులపై ఆయన మున్సిపల్ కమిషనర్ మార్కెటింగ్ దేవాలయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజారులో వినియోగదారుల సౌకర్యార్థం భద్రత దృష్ట్యా ప్రస్తుతం కొన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దీనిలో భాగంగా మార్కెట్ ప్రాంగణంలో భద్రతా చర్యలను పెంచుతున్నామన్నారు.సుమారు 51 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. రైతులు వినియోగదారులు భద్రతే లక్ష్యంగా ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.రైతు-- వినియోగదారుల మధ్య మధ్యవర్తులు లేకుండా నేరుగా,సరసమైన ధరలకు వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే లక్ష్యంతో రైతు బజార్లు ఆవిర్భవించాయన్నారు. రైతు వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా దళారీ-- మధ్యవర్తి వ్యవస్థను తగ్గించడం ఈ బజార్ల ముఖ్య ఉద్దేశం అన్నారు. తాజా, నాణ్యమైన కాయగూరలు, పండ్లు, కొన్ని పప్పులు--నూనెలు వంటివి సాధారణ మార్కెట్ల కంటే తక్కువ ధరలో లభిస్తాయన్నారు రైతుల ఆదాయం,పౌరుల ఆరోగ్యం ఇరువైపు ప్రయోజనాలు సాధించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కే. విశాలాక్షి, స్థానిక మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం...



సఖినేటిపల్లి సిటిజన్ టైమ్సు, ఏప్రియల్ 6

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని సఖినేటిపల్లి మండల బిజెపి ఆధ్వర్యంలో సఖినేటిపల్లి లో మండల పార్టీ అధ్యక్షులు పోతురాజు సురేష్ అధ్యక్షతన గొంది గ్రామంలో జండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంచి పార్టీ విశిష్టతను వివరించారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాస నగేష్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయీ, ఎల్.కె. అద్వానీల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భవించిందని, నేడు దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఆయన పనితీరును విదేశాల అధ్యక్షులు కొనియాడుతున్నారని, భారతీయ జనతా పార్టీ మొదట దేశం, రెండవది పార్టీ, మూడోది వ్యక్తిగతం అనే నినాదంతోటే కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చంపతి శివరామ కృష్ణంరాజు, ఇందుకూరి సుబ్బరాజు, బోనం నాయుడు, అల్లూరి సత్య నారాయణ రాజు, రావూరి బాబ్జి, బొమ్మిడి నరసింహస్వామి, మాలే త్యాగ రాజు, పోతురాజు గణపతి, ఎనుముల సుబ్బారావు, కొప్పినీడి మల్లేశ్వర రావు, కొంతం శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ పల్లి మంగాదేవికి అభినందనలు తెలిపిన ఎంపీ హరీష్ మాధుర్


కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6

రావులపాలెంలో జరిగిన కొత్తపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఢిల్లీలో పార్లమెంట్ సెషన్స్ జరుగుతున్న సందర్భంగా హాజరు కాలేకపోయారు. నేడు పల్లి భీమారావు స్వగ్రామానికి వానపల్లి విచ్చేసి మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవికి ఎంపీ హరీష్ మాధుర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.పల్లి భీమారావు మంగాదేవి దంపతులకు శాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు చెల్లి అశోక్ కొత్తపేట టిడిపి నేతలు పోలబత్తుల సుబ్రహ్మణ్యం గనిశెట్టి వీరేష్ నూకల వీరన్న సిద్ధబత్తుల బహుదూర్ అప్పారి శ్రీను అంబటి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి...

## లొల్ల లాకుల వద్ద కలెక్టర్‌తో కల్సి వంద రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు...






**కొత్తపేట సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

నీటి భద్రత, సంరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. సోమవారం లొల్ల లాకులు వద్ద కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తో కలిసి ఆయన ఆకుల రామకృష్ణ నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లొల్ల లాకుల వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారని ఆయన అన్నారు.నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశు సంవర్ధక శాఖలు కలిసి పాల్గొంటాయని,వంద రోజుల కార్యాచరణను నాలుగు దశల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా

ఏప్రిల్ 6--15: పనుల గుర్తింపు

ఏప్రిల్ 16--20: పరిపాలనా అనుమతులు

ఏప్రిల్ 21--జూలై 9: పనుల అమలు

జూలై 10--14: నివేదికలు సమర్పణ జరుగుతుందన్నారు. సాగునీటి సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు.చెరువులు, కాల్వలు శుభ్రపరిచే పనులు,కాల్వలు, చెరువులు, చెక్ డ్యాంలను మరమ్మతులు చేసి తొలకరి నీటి నిల్వకు సిద్ధం చేయడం ముఖ్యంగా జరుగుతుందన్నారు. ఫీడర్ ఛానెల్స్ క్లియర్ చేయడం, పూడికలు తొలగించడం, గుర్రపు డెక్క ఆకులను తొలగించడం వంటి పనులు ఈ కార్యక్రమంలో భాగంగా చేపడతామన్నారు.దీంతో వరద ముప్పు తగ్గడంతో పాటు నీటి నిల్వ పెరుగుతుందని తెలిపారు.

# రోడ్డుమీద గుంతలు పూడ్చండి ప్రజల ప్రాణాలు కాపాడండి



**రామచంద్రాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

రోడ్డు మీద గుంతలు పూడ్చండి ప్రజలు ప్రాణాలు కాపాడండి అని ప్లకార్డు తో విన్నూత్న నిరసన యాట్ల చేపట్టారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నుండి చోడవరం వెళ్ళే ప్రధాన రహదారి కబేళా దాటిన తర్వాత పెద్ద గుంత ఉన్నదని.వాహనాలకు నరకం చూపుతోందని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు.రోడ్డు మధ్యలో ఏర్పడిన ఒక భారీ గుంత ప్రాణాంతకంగా మారిందని.వాహనదారులు దగ్గరకు వచ్చే వరకు ఈ గుంత కనిపించకపోవడంతో,అక స్మత్తుగా బ్రేకులు వేసి ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడుతున్నారని. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్డు మీద గుంత కనపడక పోవడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని యాట్ల ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు ఈ గుంత లో పడి గాయాల పాలు అవుతున్నారని తెలిపారు.ఈ గుంత పూడ్చమని ఆర్.అండ్. బీ అధికారులకు పత్రికా రూపంలో ఎన్నోసార్లు కథనాలు వచ్చినా సరే అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని గ్రహించిన యాట్ల తనదైన శైలిలో రోడ్డు మీద నిలబడి రోడ్డు మీద గుంతలు పూడ్చండి ప్రజలు ప్రాణాలు కాపాడండి అని ప్లకార్డు తో విన్నూత్న నిరసన చేపట్టారు.అటుగా వెళ్తున్న వాహన దారులు ఆయనను అభినందించారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి విషయం చిన్నదైనా, ప్రమాదం పెద్దదిగా గ్రహించి తక్షణం రోడ్డు మీద గుంతలు పూడ్చి వాహనదారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పత్రికా ముఖంగా తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించాలి

## ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి






**శ్రీకాకుళం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్ :06**

ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను చట్ట పరిధిలోనే సమగ్రంగా విచారించి, బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో మొత్తం 61 వినతులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. స్వీకరించిన అర్జీల వివరాలను వెంటనే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా వేగవంతంగా పరిష్కరించాలన్నారు.అదేవిధంగాఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నిర్ణీత గడువులో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు కుటుంబ సమస్యలు, మోసపూరిత కేసులు, ఆస్తి వివాదాలు, సివిల్, సైబర్ మరియు ఇతర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

# నియోజకవర్గంలో శాంతిభద్రతలపై ఎమ్మెల్యే సమీక్ష

**నేర నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం.**

**పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే.**

**అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని పోలీసులకు సూచన.**

**గన్నవరం:( సిటిజన్ టైమ్స్) ఏప్రిల్ 06**

గన్నవరం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. సోమవారం ఉదయం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమాల నియంత్రణ కు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు. పోలీసులు



ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని, పోలీస్-ప్రజల మధ్య సమన్వయం పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ప్రజలు భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా జీవించేలా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, హనుమాన్ జంక్షన్ సిఐ రమేష్, గన్నవరం సిఐ శివ ప్రసాద్ , అన్ని స్టేషన్ల ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఫలించిన ఉప ముఖ్యమంత్రి కృషి

**అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలోకి పిఠాపురం రైల్వే స్టేషన్**

**రూ. 37.25 కోట్లతో అభివృద్ధి పనులు**

**మారనున్న పిఠాపురం రైల్వే స్టేషన్ రూపురేఖలు.**




**పిఠాపురం:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :06:**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ కృషితో పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. పిఠాపురం స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేయాలని ఆయన చేసిన ప్రతిపాదనలకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. రూ. 37.25 కోట్లతో స్టేషన్ లో మౌలిక వసతులు అభివృద్ధి చేయనుంది. గత పిఠాపురం పర్యటనలో పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లిన సందర్భంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు అశుభ్రత, దుర్గంధం వెదజల్లుతుండడాన్ని చూశారు. రైల్వే స్టేషన్ పరిసరాలను తక్షణం శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో సమావేశం సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్చించారు. ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమైన పిఠాపురంలోని రైల్వే స్టేషన్ కి దూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తారని, వారి సౌకర్యార్థం అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభ్యర్ధన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ పిఠాపురం స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చింది. స్టేషన్ భవనం, ముఖద్వారంతోపాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతిగది నిర్మాణం, అత్యాధునిక టాయిలెట్లు, డ్రైనేజీ వ్యవస్థ, కేబులింగ్, ప్లాట్ ఫారం అభివృద్ధి, షెల్టర్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనుంది. ఈ సందర్భంగా అడిగిన వెంటనే పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, తక్షణం స్పందించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ కి, పిఠాపురం అభివృద్ధికి నిరంతర మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పిజిఆర్ఎస్‌కు 396 అర్జీలు..

## - ప్రజా సమస్యలపై అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కారించాలి..

## - జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్..



**కాకినాడ సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ 6**

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసు, డీఎల్డీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జేసీ ఆదేశించారు.బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం -396 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యతను ఇచ్చి ప్రత్యేక దృష్టితో పరిస్కరించాలన్నారు. రీ ఓపెన్ చేసిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారులకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు.శాఖల వారిగా పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు జేసీ సూచించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 10 అర్జీలు..**


రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్.. కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సర్వే అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు,సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం10 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా వినతుల పరిష్కారం

## - ప్రజా దర్బార్‌లో స్పష్టమైన ఆదేశాలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, ఏప్రియల్:06**

ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని, ఈ ప్రక్రియలో సిబ్బంది జవాబుదారీగా వ్యవహరించాలని విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. బాధితులకు వారి వినతులపై సరైన సమాచారం అందిస్తూ, సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని సూచించారు. సోమవారం ఉదయం విఎంఆర్‌డిఎ కార్యాలయం మూడో అంతస్తు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఛైర్మన్ పాల్గొని బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, బాధితులను పదేపదే కార్యాలయానికి తిప్పవద్దని అధికారులకు సూచించారు.వినతులపై తీసుకున్న చర్యల వివరాలను గడువులోగా బాధితులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5 వినతులు అందాయి. వాటిలో ప్లానింగ్ విభాగానికి 2, ఎస్టేట్ విభాగానికి 1, మిగిలినవి పరిపాలన విభాగానికి సంబంధించినవి ఉన్నాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె. రమేష్ సహా వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.




# ఆంధ్ర విశ్వ విద్యాలయం మెగా కల్చరల్ ఫెస్ట్ ముగింపు వేడుకలకుపవన్ కళ్యాణ్‌కి ఆహ్వానం

## ఉప ముఖ్యమంత్రివర్యుల చేతుల మీదుగా కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ

**పిఠాపురం:( సిటిజన్ టైమ్స్ ): ఏప్రియల్ :06:**

ఆంధ్ర విశ్వ విద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మెగా కలర్చరల్ ఫెస్ట్ ముగింపు వేడుకల పోస్టర్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. సోమవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో యూనివర్శిటీ అధికారులు పవన్ కళ్యాణ్ ని కలిశారు. ఈ నెల 8వ తేదీన జరగనున్న ఈ వేడుకలకి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రెక్టార్ ప్రొఫెసర్ పులిపాటి కింగ్, యూనివర్శిటీ క్రీడా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ మోహన్ , దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ పల్లవి, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మెంబర్ సెక్రటరీ కోటమరాజు శరత్ పాల్గొన్నారు.



# అఖిల్ ని మారుతి లైన్ లో పెడుతున్నాడా?

అక్కినేని వారసుడు అఖిల్ సక్సెస్ కోసం ఎలా ఎదురు చూస్తున్నాడో? చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో ఆశలు పెట్టుకున్న -ఏజెంట్- ఫలితం ఊహించని విధంగా రావడంతో? మరోసారి ఫ్లాప్ రూపంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. -మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్- తో వచ్చిన సక్సెస్ ను -ఏజెంట్- తోనూ కొనసాగించాలని చూసిన ఆలోచనకు బ్రేక్ పడింది. -ఏజెంట్- హిట్ అయితే కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంటుందని ఎంతో ఆశించాడు కానీ ఫలితం తీవ్ర నిరాశనే మిగిల్చింది. దీంతో కొత్త కథలు, దర్శకుల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు.







ప్రస్తుతం మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో -లెనిన్- లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇప్పటికే చిత్రీకరణ ముగింపు దశకే చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగు తున్నాయి. సమ్మర్ కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే అగ్ర హీరోల చిత్రాలు రిలీజ్ కు ఉండ టంతో వెనక్కి తగ్గుతున్నాడు. మరి తదుపరి చిత్రాల సంగతేంటి? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. అఖిల్ కోసం మారుతి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే అఖిల్ తో రెండు..మూడు మీటింగ్లు కూడా జరిగాయని సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.

మరి ఈ కాంబో సెట్ అవుతుందా? లేదా? అన్నది ఇంకా చర్చల దశలో ఉంది కాబట్టి క్లారిటీ రావడానికి సమయం పడతుంది. మారుతి చివరిగా ప్రభాస్ తో తెరకెక్కించిన -ది రాజాసాబ్- ఫ్లాప్ అయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి మారుతి హీరోల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తర్వాత ఏ హీరోతో సినిమా చేసిన అది పక్కా హిట్ అవ్వాలనే కసితో పని చేస్తున్నాడు. ఇప్పటికే మారుతి అక్కినేని కాంపౌండ్ లో నాగచైతన్య హీరోగా -శైలిజ రెడ్డి అల్లుడు- అనే సినిమా తెరకెక్కించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. కానీ కమర్శియల్ గా మంచి లాభాలే తెచ్చి పెట్టింది. ఆ పాజిటివ్ సైన్ అఖిల్ సినిమా పరంగా కలిసొచ్చే అవకాశం ఉంది.ద

అఖిల్ కూడా కొత్త దర్శకుల్ని ఎంచుకోవడంలో విఫలమవుతున్నాడు. ఇంత వరకూ అతడు చేసిన ప్రయత్నాల్లో ఒకటి రెండు తప్ప పెద్దగా కలిసి రాలేదు. ఈ క్రమంలో మారుతి లాంటి అనుభవం ఉన్న దర్శకుడితో సినిమా చేస్తే అఖిల్ కి ప్లస్ అవుతుందనే భావన ఉంది.ఇంకా అఖిల్ వేర్వేరు దర్శకులతోనూ టచ్ లో ఉన్నాడు. వాళ్లందరిలో ఎవరి మంచి కథతో ముందుకొస్తే వాళ్లతోనే ముందుకెళ్తాడు. మరి మారుతి విషయంలో ఎలాంటి ప్రకటన వస్తుందో చూడాలి.

## CSK ఫ్యాన్స్‌కి కిర్రాక్ న్యూస్.. ధోనీ, బ్రెవిస్ రీఎంట్రీకి డేట్ ఫిక్స్.. వచ్చేది ఆ రోజే!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ ఆరంభంలోనే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు గడ్డు పరిస్థితులని ఎదుర్కొంటుంది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో బరిలోకి దిగిన జట్టు వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఘోర ఓటమిని చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్స్ తో జరిగిన హైవోల్టేజ్ పోరులో చెన్నై ఘోరంగా ఓడిపోయింది. మైదానంలో మహేంద్ర సింగ్ ధోనీ మార్గనిర్దేశం లేకపోవడం, వికెట్ల వెనుక అతడి చాకచక్యం లోపించడంతో జట్టు ప్రదర్శనపై తీవ్రంగా కనిపిస్తుంది. పిక్క కండరాల గాయంతో మొదటి రెండు వారాలు ధోనీ అందుబాటులో ఉండరని సీఎస్కే ఫ్రాంచైజీ ప్రకటించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అతడి రాకను త్వరలోనే ఫిక్స్ చేసే అవకాశం ఉంది.


**తలా రీఎంట్రీ:**

నిజానికి మహేంద్ర సింగ్ ధోనీ ఐదో మ్యాచ్‌లో కోల్‌కతాపై పునరాగమనం చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ జట్టు వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉండటంతో, చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఏప్రిల్ 11వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌లోనే ఎంఎస్ ధోనీ బరిలోకి దిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తుంది. దీని కోసం ప్రత్యేకంగా ఫిట్‌నెస్ పరీక్షను నిర్వహించబోతున్నట్లు సమాచారం. ఒకవేళ ఈ పరీక్షలో ధోనీ నెగ్గితే, సొంత మైదానంలో అభిమానుల కేరింతల మధ్య మహేంద్రుడు మెరుపులు మెరిపించడం ఖాయంగా మారనుంది.

**ఫినిషర్‌గా ధోనీ:**

వయసు మీద పడుతున్నప్పటికీ, ఎంఎస్ ధోనీ ఫినిషింగ్ సామర్థ్యం ఏమాత్రం తగ్గలేదు.. వికెట్ కీపింగ్‌లో మెరుపు వేగంతో స్పందించడమే కాకుండా, క్లిష్ట సమయాల్లో బౌలర్లకు సరైన సలహాలు ఇవ్వడంలో అతడు కీలక పాత్ర పోషిస్తాడు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ధోనీ అనుభవం చెన్నై జట్టుకు ఎంతో అవసరం అని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ తో జరిగే మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల ఖాతా తెరవాలని సీఎస్కే పట్టుదలతో ఉంది. ఈ కీలక పోరులో ధోనీతో పాటు మరో ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ సైతం తుది జట్టులోకి ఎంట్రీ ఇస్తాడని.. వీరిద్దరి రాకతో జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు.


## ఇకపై ఆ పప్పులు ఉడకవు.. చిన్నస్వామిలో సీన్ మారింది: బెంగళూర్ పిచ్ సీక్రెట్ బయటపెట్టిన పడిక్కల్



బెంగళూర్‌లోని చినస్వామి స్టేడియం.. గ్రౌండ్ చిన్నగా ఉంటుంది.. ఈ స్టేడియంలో జరిగే మ్యాచుల్లో దాదాపు భారీ స్కోర్లే నమోదు అవుతుంటాయి. బ్యాటర్ల బౌండ్రీల సునామీతో అభిమానులకు కూడా కావాల్సినంత మజా దొరుకుతుంది. కానీ ఇకపై ఆ పప్పులు ఉడకవు.. వచ్చి రాగానే సిక్సులు కొడతామంటే కుదరదు.. చిన్నస్వామిలో సీన్ మారింది అంటున్నాడు ఆర్సీబీ బ్యాటర్, కర్నాటక లోయల్ బాయ్ దేవదత్ పడిక్కల్. ఆదివారం (ఏప్రిల్ 5) చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ తలపడ్డ విషయం తెలిసిందే. ఈ మ్యాచులో అతిథ్య బెంగళూర్ 43 పరుగుల తేడాతో చెన్నైను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం ఆర్సీబీ బ్యాటర్ పడిక్కల్ మాట్లాడుతూ చిన్నస్వామి పిచ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్నస్వామి పిచ్‌లో బ్యాటింగ్ తీరు మారిందని.. గతంలో మాదిరిగా తొలి బంతి నుంచే భారీ స్కోరు చేయడం ఇకపై సాధ్యం పేర్కొన్నాడు. తొలి ఓవర్లలో పిచ్ కొంచెం జిగటగా ఉంటుందని.. దీంతో మొదటి నుంచి దూకుడుగా ఆడటం ఇబ్బందికరమన్నాడు. తొలుత వికెట్లు కాపాడుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని.. బంతి పాతబడే కొద్ది బ్యాటింగ్ ఈజీ అవుతుందని చెప్పాడు. 2025లో మా హోం గ్రౌండ్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయిన తర్వాత మేం ఈ విషయాన్ని గుర్తించామని తెలిపాడు. ఆ ఎదురుదెబ్బల నుంచి గుణపాఠం నేర్చుకుని.. తొలి 10 ఓవర్లలో అతిగా దూకుడుగా వెళ్లకుండా ఆడాలని నిర్ణయించుకున్నామని టీమ్ ప్లానింగ్ వివరించాడు.

చెన్నై, ఆర్సీబీ మ్యాచ్ అచ్చం పడిక్కల్ చెప్పిన మాదిరిగానే జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ పవర్ ప్లేలో అనుకున్నంతా దూకుడుగా ఆడకలేకపోయింది. విధ్వంసకర ప్లేయర్ సాల్ట్, కోహ్లీ వేగంగా రన్స్ చేయడంలో ఇబ్బంది పడ్డారు. పవర్‌ప్లేలో ఆర్సీబీ కేవలం 51 పరుగులు మాత్రమే చేయగలిగింది. కానీ ఆర్సీబీ 10 ఓవర్ల వరకు వికెట్లను కాపాడుకుంది. ఆ తర్వాత నుంచి గేర్ మార్చి ఆర్సీబీ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. చివరి ఐదు ఓవర్లలోనే ఆర్సీబీ 97 పరుగులు చేసిందంటే ఆ జట్టు ఏ విధంగా విధ్వంసం సృష్టించిందో అర్థం చేసుకోవచ్చు. ఇక, కొండంత లక్ష్యం కండ్ల ముందు ఉండటంతో పిచ్ పరిస్థితి గురించి పట్టించుకోకుండా చెన్నై బ్యాటర్లు తొలి బంతి నుంచే బాదుడు మొదలు పెట్టారు. దీంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు నాలుగు కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడికి గురై చివరకు మ్యాచ్ ఓటమి పాలైంది.

## స్నాప్‌చాట్ పోస్ట్.. అమ్మాయితో అడ్డంగా దొరికేసిన అర్ష్‌దీప్ సింగ్




పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తన పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా అతడి స్నాప్‌చాట్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు డేటింగ్ రూమర్లకు దారి తీశాయ. ఒక మిస్టరీ గర్ల్ చేయి పట్టుకుని ఉన్న ఫోటోను షేర్ చేయడంతో, ఆ అమ్మాయి ఎవరనే దానిపై అభిమానుల్లో ఇంట్రెస్ట్ మొదలైంది. ఇక ఆ అమ్మాయి పంజాబీ నటి సప్రీన్ కౌర్ అని నెటిజన్లు భావిస్తున్నారు. ఫోటోలో కనిపిస్తున్న అమ్మాయి చేతిపై ఉన్న టాటూ, సప్రీన్ కౌర్ టాటూతో సరిపోలడమే ఇందుకు ప్రధాన కారణం.. అంతేకాదు, ఇటీవల ముంబైలోని వాంఖడే స్టేడియంలో, న్యూ చండీగఢ్‌లో జరిగిన పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లకు ఆమె హాజరుకావడం ఈ అనుమానాలను మరింత బలపరిచింది.

సప్రీన్ కౌర్ పంజాబీ చిత్ర పరిశ్రమలో పలు పంజాబీ మ్యూజిక్ వీడియోలు, సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా, కపిల్ దేవ్ నాయకత్వంలోని 1983 వరల్డ్ కప్ విజయం ఆధారంగా తెరకెక్కిన '83' సినిమాలో కూడా ఆమె ఒక పాత్రలో నటించారు.

**మైదానంలో అర్ష్‌దీప్:**

ఈసారి జరుగుతున్న ఐపీఎల్ లో అర్ష్‌దీప్ సింగ్‌కు అంతగా కలిసిరాలేదు. ఈ సీజన్‌లో అతడు ఇప్పటి వరకు ఒక్క వికెట్ కూడా తీయలేదు. లైన్ అండ్ లెంగ్త్ విషయంలో కాస్త ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తోంది. ఈ 27 ఏళ్ల ఈ లెఫ్ట్ హ్యాండ్ పేసర్ త్వరలోనే ఫామ్‌లోకి వచ్చి పంజాబ్ కింగ్స్ జట్టుకి తొలి టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాడని టీమ్ మేనేజ్‌మెంట్, అభిమానులు ఆశిస్తున్నారు. అటు వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం, ఇటు మైదానంలో సవాళ్లతో అర్ష్‌దీప్ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తున్నారు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776